


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 335 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ బుధవారం 23 అక్టోబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# కేబినెట్ విస్తరణకు మళ్లీ బ్రేక్..

## ఇక వారంతా మంత్రులయ్యేదెన్నడు..?



**అక్షరవిజేత తెలంగాణ :** కొండా సురేఖ వ్యాఖ్యలు.. కేటీఆర్ సంచలన నిర్ణయం ఇక.. కేటీఆర్ కూడా మంత్రి సురేఖ అనుచిత వ్యాఖ్యలతో తనతోపాటు, తన ఫ్యామిలీ పరువుకు భంగం కలిగించారని నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. మంత్రి కొండా సురేఖ మాజీమంత్రి కేటీఆర్, సినీనటుడు నాగార్జున మీద చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపింది. అటు రాజకీయంగానూ, ఇటు టాలీవుడ్‌లోనూ మంత్రి వ్యాఖ్యలపై ప్రకంపనలు రేపాయి. ఇంకా ఆ వివాదం సమసిపోలేదు. కోర్టులో విచారణ కొనసాగుతూనే ఉంది. కేసులతో పాటే మంత్రి సురేఖ పరువు నష్టం దావాలను సైతం ఎదుర్కొంటున్నారు. ఫైనల్‌గా తీర్పు ఏం రాబోతోందని అందరిలోనూ ఉత్కంఠ అయితే కనిపిస్తోంది. కేటీఆర్‌ను టార్గెట్ చేసిన మంత్రి సురేఖ.. ఆయనపై పలు ఆరోపణలు చేశారు. ఏకంగా హీరోయిన్లకు డ్రగ్స్ అలవాటు చేయించారని, హీరోయిన్లను పలురకాలుగా వేధించారంటూ ఆరోపించారు. అలాగే.. అటు సినీ నటుడు నాగార్జున కుటుంబంపైనా ఆమె సంచలన ఆరోపణలు చేశారు. దీంతో ఇద్దరూ వేర్వేరుగా కోర్టులో పిటిషన్ వేశారు. నాగార్జున క్రిమినల్ కేసు పెట్టడంతో పాటు పరువునష్టం దావా సైతం వేశారు. ఆ కేసు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇక.. కేటీఆర్ కూడా మంత్రి సురేఖ అనుచిత వ్యాఖ్యలతో తనతోపాటు, తన ఫ్యామిలీ పరువుకు భంగం కలిగించారని నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. కొండా సురేఖ మాట్లాడిన వీడియోలను కోర్టుకు అప్పగించారు. కీలకమైన మరో 23 రకాల ఆధారాలనూ ఆయన సమర్పించారు. అలాగే.. ఈ కేసులో కేటీఆర్ తరఫున సాక్షులుగా బాల్కసుమన్, సత్యవతి రాథోడ్, ఉమ, శ్రవన్ పేర్లను ఇచ్చారు. కేటీఆర్ తనపై నిరాధార ఆరోపణలకు చెక్ పెట్టేందుకు సురేఖ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. కొండా సురేఖ అభ్యతకర వ్యాఖ్యలపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేసినట్లు పేర్కొన్నారు. కొంత కాలంగా తన క్యారెక్టర్‌ను దిగజార్చేందుకు సోషల్ మీడియాలో చేసే ప్రయత్నాలకు అడ్డూఅదుపు లేకుండా పోయిందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా తాను వ్యక్తిగత వివాదాల కంటే ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇస్తానని ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. రాజకీయ విమర్శల పేరుతో ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేసే వారికి ఇది గుణపాఠం కావాలి అని తెలిపారు. వాటన్నింటికీ చెక్ పడాలంటే కఠిన నిర్ణయం తీసుకోక తప్పదని తెలిపారు. ఎప్పటికైనా కోర్టులో న్యాయం గెలుస్తుందని, తమకు తప్పకుండా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

# భూమి దిశగా దూసుకువస్తున్న విమానం సైజ్ ఉన్న ఆస్టరాయిడ్..

## నాసా వార్నింగ్..!



**అక్షరవిజేత ఢిల్లీ :** ఆస్టరాయిడ్స్‌తో భూమికి ప్రమాదం పొంచి ఉన్నది. విశ్వంలో ఓ గమ్యం అంటూ లేకుండా సంచరిస్తున్న ఈ గ్రహశకలాలు భూమి వైపుగా దూసుకువస్తుంటాయి. ఇందులో కొని భూమికి దగ్గరా వచ్చి వెళ్తుంటాయి. అప్పుడప్పుడు చిన్న చిన్నవి భూమి వాతావరణంలోకి ప్రవేశిస్తుంటాయి. భూ వాతావరణంలోకి రాగానే మండిపోతుంటాయి. అయితే, భారీ గ్రహశకలాలు ఢీకొట్టే మాత్రం పెను విధ్వంసం కలిగించే అవకాశం ఉన్నది. భారీ గ్రహశకలం భూమిని ఢీకొట్టడంతోనే ఆ సమయంలో డైనోసార్స్ జాతి అంతరించిందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. అయితే, తాజాగా అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా మరోసారి ఆస్ట్రరాయిడ్స్‌పై హెచ్చరికలు జారీ చేసింది. ఈ నెల 24న మధ్యాహ్నం 1.50 గంటల సమయంలో భూమికి దగ్గర నుంచి ఓ గ్రహశకలం వెళ్తుందని చెప్పింది. ఈ గ్రహశకలానికి 2024 టీపీ17గా నామకరణం చేసింది. ఈ గ్రహశకలం విమానం సైజులో ఉంటుంది.

ఇది భూమికి 46లక్షల కిలోమీటర్ల దూరం నుంచి ప్రయాణిస్తుందని పేర్కొంది. భూమికి దగ్గరగానే వెళ్తుందని పేర్కొంది. ఈ ఆస్టరాయిడ్ గంటకు 20,832 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తుందని పేర్కొంది. ప్రస్తుతం ఈ ఆస్టరాయిడ్ గమనాన్ని నాసా నిశితంగా పరిశీలిస్తున్నది. గ్రహశకలం వేగం సాధారణం అయినప్పటికీ.. భూమికి దాని సమీపంగా వెళ్తున్న నేపథ్యంలో శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షిస్తోంది. ఆస్టరాయిడ్ 2024 టీపీ17 గ్రహశకలం 46,40,400 కిలోమీటర్ల దూరంలో నుంచి వెళ్తుండగా.. ఇది భూమి, చంద్రుడి మధ్య దూరం 3.84లక్షల కిలోమీటర్ల కంటే 12 రెట్లు ఎక్కువ. ప్రస్తుతం ఈ గ్రహశకలం నుంచి భూమికి ఎలాంటి ప్రమాదం లేదని నాసా ధ్రువీకరించింది. నాసా సెంటర్ ఫర్ నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్ స్టడీస్ గ్రహశకలాలపై నిఘా వేసి ఉంచుతుంది. గ్రహశకలాలకు సంబంధించిన డేటాను సేకరించేందుకు ప్రపంచవ్యాప్తంగా అనేక అబ్జర్వేటరీల సహాయం తీసుకుంటుంది. గ్రహశకలం నుంచి ఇప్పటికప్పుడు ఎలాంటి ముప్పు లేకపోయినప్పటికీ.. రక్షణ వ్యూహాలను మెరుగుపరచడానికి నాసా నిరంతరం కృషి చేస్తోంది.

# రాష్ట్రానికి హెూం మంత్రి లేకపోవడం వల్లే ఈ సమస్య వచ్చింది : కేటీఆర్



**అక్షరవిజేత తెలంగాణ :** రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఇకనైనా ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కొన్ని నెలల నుంచి జనం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు అదే విషయాన్ని స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలుగుతోందని అన్నారు. రాష్ట్రానికి హెూంమంత్రి లేకపోవటం, పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో బిజీగా ఉండటంతోనే ఈ సమస్య తలెత్తిందని అభిప్రాయపడ్డారు. ఇకనైనా శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని కేటీఆర్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారని.. వారి పని వారిని చేసుకొనిస్తే శాంతి భద్రతలు, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడగలుగుతారని అన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలయ్యే వరకు గ్రూప్-3, గ్రూప్-2 వాయిదా వేయండి.

**- సీఎం రేవంత్‌కు ఎస్సీ విద్యార్థుల లేఖ**



**అక్షరవిజేత తెలంగాణ :** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగే వరకు గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను వాయిదా వేసి న్యాయం చేయాలని ఎస్సీ సామాజిక విద్యార్థులు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేయాలని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పు ఇచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ వర్గీకరణ తక్షణమే అమలు చేస్తామని.. త్వరలో జరుగబోయే పరీక్షల్లోనూ వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలులో న్యాయపరమైన చిక్కులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం 12/10/2024 రోజున జస్టిస్ షమీం అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జీవో జారీ చేసిందన్నారు.

ఈ క్రమంలో దాదాపు ఎన్నో ఏళ్ల నుంచి వర్గీకరణ ఫలాలకు దూరంగా వివక్షకు గురవుతున్న ఎస్సీ సామాజిక ఉపకులాలకు గొప్ప అవకాశం వర్గీకరణ అని తెలిపారు. వర్గీకరణ అమలులోకి వచ్చిన తర్వాతే రాబోయే గ్రూప్-3, గ్రూప్-2 పరీక్షలు నిర్వహించాలని.. ఎస్సీ సామాజిక వర్గ ఉపకులాలకు రిజర్వేషన్లు దక్కేలా చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం రాబోయే నోటిఫికేషన్‌లో ఇంత పెద్ద మొత్తంలో ఖాళీల సంఖ్య ఉండకపోవచ్చని.. వర్గీకరణ అమలు జరిగే వరకు పరీక్షలు వాయిదా వేయాలని.. అదనంగా పోస్టులు కలిసి మిగతా సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని కోరారు.

# కేరళకు బయలుదేరి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి



**అక్షరవిజేత తెలంగాణ :** కేరళలోని వయనాడ్ ఎంపీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంకా గాంధీ బుధవారం నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళకు బయలుదేరి వెళ్లారు. రేపు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకుంటారని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గే వంటి నేతలు హాజరు కానున్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన ఎన్టీఆర్ చౌరస్తా

-ఎన్టీఆర్ చౌరస్తాలో వెలసిన ఫ్లెక్సీలను తొలగించని మున్సిపల్ అధికారులు

-అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తుల ఫ్లెక్సీలు కావడంతో తొలగించడం లేదంటున్న పట్టణ ప్రజలు

-ఫ్లెక్సీలు ఉండడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని వైనం

-ఎన్టీఆర్ చౌరస్తాలో ఉన్న ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలంటున్నా పట్టణ ప్రజలు

-తుఫాన్ ప్రభావంతో గాలి వానతో ఫ్లెక్సీలు వాహనదారులపై పడే అవకాశం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈనెల 15న వికారాబాద్ జిల్లా పరిధిలోని పూడూర్ మండలానికి అతి సమీపంలో ఉన్న దామగుండం అడవిలో ఏర్పాటు చేస్తున్న నేవీ రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేయడానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి స్వాగతం చెప్పే విషయంలో ఎన్టీఆర్ చౌరస్తాలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. నేవి రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసి సుమారు తొమ్మిది రోజులు గడిచిన వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో వెలసిన ఫ్లెక్సీలను తొలగించకపోవడం ఏంటని పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులు, సిబ్బందిపై మండిపడుతున్నారు. ఎన్టీఆర్ చౌరస్తా గుండా ప్రతిరోజు ఉదయం సాయంత్రం పాఠశాలలకు వెళ్లే బస్సులు తిరుగుతూ ఉంటాయి. ఎన్టీఆర్ చౌరస్తాలో ఫ్లెక్సీలు ఉండడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అధికార పార్టీకి చెందిన వ్యక్తుల ఫ్లెక్సీలు కావడంతో మున్సిపల్ అధికారులు తొలగించడం లేదని పట్టణ ప్రజలు గుసగుసలు ఆడుతున్నారు. రెండు మూడు రోజులలో తుఫాను ప్రభావంతో గాలి వాన వచ్చే అవకాశాలు ఉన్నాయని, గాలి వానకు ఫ్లెక్సీలు వాహనదారులపై పడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వికారాబాద్ ప్రాంతానికి చెందిన ప్రజలు ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని అంటున్నారు.ప్రమాదాలు జరగకముందే ఎన్టీఆర్ చౌరస్తాలో వెలసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# పెండింగ్ లో ఉన్న 4 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లో విడుదల చేయాలి.. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నేత లింగయ్య యాదవ్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో 4 వేల కోట్ల ఉన్న ఫీజ్ రియంబర్స్ మెంట్ మరియు స్కాలర్షిప్లు విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి కొత్త బస్టాండు బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీతో మహాధర్న నిర్వహించడం జరిగింది. ఈ సందర్భగా లింగయ్య యాదవ్ మాట్లాడుతు ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల పై చదువులకు వెళ్లాలంటే విద్యార్థుల స్కాలర్షిప్లు రాక యజమాన్యాలు విద్యార్థుల ఇబ్బందులకు గురిచేస్తున్నారు . అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు సొంత భవనాలు లేక సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు అల్లాడుతున్నారు తక్షణమే ప్రభుత్వాలు సొంత భవనాలు కట్టించి అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నెలనెలా పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అదే విధంగా విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్ర సచివాలయనీ ముట్టడిస్తం అని హెచ్చరిస్తున్నాం .ఈ కార్యక్రమం లో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేశ్ చారి జిల్లా కన్వీనర్ బయ్య రాజేష్ , జిల్లా కార్యదర్శి పరల సాయి కుమార్, పెంపహాడ్ మండల అధ్యక్షుడు దుబాయ్ మల్లేష్ యాదవ్, లింగంపల్లి మధుకర్, అధిల్ భాయ్, విద్యార్థులు ఏర్పుల గౌతమి ,అనూష, జటంగి బావిత, ప్రణవి ,శైలజ ,మహేశ్వరి, శాన్వి శారద సౌజన్య సోనీ గణేష్ తదితర విద్యార్థులు పాల్గొని ర్యాలీ ,ధర్నాని విజయవంతం చేశారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**అక్షర విజేత సిద్దిపేట** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం రోజు పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో లో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఓపెన్ హౌస్ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు.సిద్దిపేట పట్టణంలో, సిద్దిపేట రూరల్ పరిధిలో ఉన్న ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1700 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ స్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి, పోలీసుచట్టాల గురించి.సీసీకెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి,డాగ్ స్క్వాడ్,ఫింగర్ ప్రింట్ డివైస్,ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి వివరించారు. పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, ఏకే 47, ఎస్ఎల్ఆర్, కార్బన్, 9 ఎం ఎం పిస్తోల్, బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అనురాధ ఐపిఎస్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు మరియు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా ఆయుధాల గురించి తదితర అంశాల గురించి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు, ఉత్సవంగా విద్యార్థులు పాల్గొన్నారు మరియు సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో మరియు జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వీడియో ఆడియో రూపంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ రూమ్ లో ఉన్న సీసీ కెమెరాలను వాటి వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించడం జరిగింది. పోలీసు చట్టాలు పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు కమ్యూనికేషన్ విహెచ్ఎఫ్ సెట్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నమూనా డయోగ్రామ్ వేసి రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి మరియు జీబ్రాలయం తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, విష్ణు ప్రసాద్, రాజేష్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, వన్ టౌన్ ఎస్ఐ నరసింహారావు, మరియు కమిషనర్ కార్యాలయంలో పనిచేసే వివిధ విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు మాతృ వియోగం

**అక్షరవిజేత కరీంనగర్:** మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఇంట్ల విషాదం నెలకొంది తన మాతృమూర్తి గంగుల నరసవ్వ అనారోగ్యంతో సోమవారం అర్ధరాత్రి మృతి చెందారు ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నగర మేయర్ బీఆర్ఎస్ నాయకులు పలువురు కార్పొరేటర్లు భౌతికకాయానికి నివాళులర్పించి కమలాకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# ఆశా లకు రిజిష్టర్ లు పంపిణీ



**అక్షర విజేత రాజోలి:** రాజోలి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు ఆశ కార్యకర్త దినచర్యల రికార్డు లను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు పంపిణీ చేశారు. రాజోలి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పనిచేస్తున్న 35మంది ఆశా కార్యకర్తలకు రిజిష్టర్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ కార్యకర్త దినచర్య ల రికార్డు లో 17 రకాల రిజిష్టర్ లు ఉన్నాయని ఆయన అన్నారు. ప్రతి రోజూ ఆశా లు మీ దిన చర్య లను రిజిష్టర్ లో నమోదు చేయాలని అలాగే ప్రతి నెల జరిగే ఆశా డే మీటింగ్ రోజు ఈ రిజిష్టర్ ను తప్పకుండా తీసుకొని రావాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో టిబి నోడల్ అధికారి జయప్రకాశ్,హెల్త్ సూపర్ వైజర్ హెలెన్,వెంకటేశ్వరీ, ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి పన్ను సకాలంలో చెల్లించి అభివృద్ధికి తోడ్పడండి



**అక్షర విజేత సిద్దిపేట** పన్ను వసూలు 100 శాతం పూర్తి చేయాలన్న కమిషనర్ అశ్రిత్ కుమార్ ఆదేశాలమేరకు నేడు ఇంటి నంబర్ 17-3-88/2/2 యొక్క ఇంటి పన్ను 2,78,456 రూపాయలు బి.శ్రీకాంత్ ఆర్ ఓ వంగ సత్యనారాయణ రెడ్డి వద్ద నుండి వసూలు చేయించటం జరిగింది. పట్టణ ప్రజలు సైతం ఇంటి మరియు నీటి పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలన్నారు. ఇంటి పన్నులు సకాలంలో చెల్లించటం వలన అపరాధ రుసుము బారిన పడకుండా ఉండవచన్నారు. వారి వెంట నరేష్ బిల్ కలెక్టర్ ఉన్నారు.

# నివాళులర్పించిన సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** పట్టణంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్లో స్థానిక 23 వ వార్డుకు చెందిన స్వతంత్ర సమరయోధులు కీర్తిశేషులు బొల్లెద్దు వెంకట్ రాములు సతీమణి కీర్తిశేషులు బొల్లెద్దు తిరుపతమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతుల తో పాటు 17వ వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహజాన్ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాజుల రాంబయమ్మ, ఎర్రమళ్ళ దానియేలు,కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# బలమైన ప్రజా ఉద్యమాల నిర్మాణం ద్వారానే ప్రజా సమస్యలను పరిష్కరించుకోగలం.

**- గోకినేపల్లి వెంకటేశ్వరరావు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు**



**అక్షర విజేత సూర్యపేట్ ప్రతినిధి** బలమైన ప్రజా ఉద్యమాల నిర్మాణం ద్వారానే ప్రజా సమస్యలను పరిష్కరించుకోగలమని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. నేరేడుచర్ల పట్టణంలోని రవన్న నగర్లో కామ్రేడ్ వాసపల్లయ్య అధ్యక్షతన కోదాడ హుజూర్నగర్ డివిజన్ల సంయుక్త జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది.దీనికి ముఖ్య వక్తగా పార్టీ రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు గోకినేపల్లి వేంకటేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ పాలకవర్గ పార్టీలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందాయని ఆరోపించారు. ఎన్నికలకు ముందు అనేక రకాల వాగ్దానాలు చేసినటువంటి పాలకవర్గ పార్టీలు ఎన్నికల అనంతరం వారు చేసిన వాగ్దానాలను విస్మరించి,ఒకరిపై మరొకరు నిందలు వేస్తూ బురదలు చల్లుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప,సమస్యల పరిష్కారం కోసం ఏ మాత్రం కృషి చేయడం లేదని అన్నారు.రోజురోజుకు పెరుగుతున్న సమస్యలతో ప్రజాజీవనం అస్తవ్యస్తమవుతుందన్నారు. సమస్యలను పరిష్కరించాలని జనం రోడ్ల మీదికి వస్తున్నారని అన్నారు. నిరుద్యోగం,అధిక ధరలు, దోపిడీలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను పరిష్కరించమని ప్రజలు డిమాండ్ చేస్తుంటే,పాలకవర్గాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నాయి అన్నారు.కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఒక మతోన్మాద పార్టీగా అవతరించి హిందుత్వం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ ప్రజలను చీల్చుతుందన్నారు. కొత్త చట్టాల పేరుతోటి ప్రజా ఉద్యమాలను అనచటానికి అనేక కుటిల ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు.అలాగే రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వారానికి రెండుసార్లు ఢిల్లీ యాత్రలు చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా,రకరకాల కుంటి సాకులతో హామీల అమలు వాయిదా వేస్తుంది అన్నారు. అందుకని ప్రజలు,ప్రజాతంత్ర వాదులు,విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించడం ద్వారానే పాలకవర్గాల మెడలు వంచి ప్రజా సమస్యలను పరిష్కరించుకోగలము అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కోదాడ హుజూర్నగర్ సంయుక్త డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీకి కార్యదర్శిగా వాసపల్లయ్య, సహాయ కార్యదర్శులుగా చెరుకు ఎల్లయ్య, సయ్యద్ హుస్సేన్ లతో పాటు మరో ఎనిమిది మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్,ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాయకులు పేర్ల నాగయ్య, టియుసీఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్,పార్టీ నాయకులు చెర్కు ఎల్లయ్య,గణేష్, అంబటి భిక్షం, మహేష్,పావని లక్ష్మి సత్యక్క, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నంగునూరు మండల కేంద్రంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం



**అక్షర విజేత,నంగునూర్:-** సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం పై దాడికి నిరసనగ హిందూ సంఘాల అధ్వర్యంలో నంగునూర్ మండల కేంద్రంలో స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్న వ్యాపార వాణిజ్య వర్గాలు.ఈ సందర్భంగా హిందూ సంఘం నాయకులు మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆలయం పై దాడికి దిగిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఇకనైనా హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా ఇలాంటి దుర్ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు నంగునూరు బంద్ లో స్వచ్ఛందంగ పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్క వ్యాపారస్తులకి నంగునూర్ గ్రామ ప్రజలకు హిందూ సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు.

## 2021 సంవత్సరంలోపు గ్రాడ్యుయేట్స్ కంప్లీట్ అయిన యువత ఓటు నమోదు చేసుకోవాలి ఎమ్మార్వో సరిత

**అక్షర విజేత నంగునూరు:-** ఉమ్మడి మెదక్ కరీంనగర్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ నేపథ్యంలో నంగునూరు మండలంలోని గ్రాడ్యుయేట్స్ 2021 సంవత్సరంలోపు కంప్లీట్ అయినవారు నవంబర్ 6 తేదీ లోపు ఓటు నమోదు చేసుకోవాలని ఎమ్మార్వో సరిత అన్నారు ఆన్లైన్లో నమోదు చేసుకున్నవారు కచ్చితంగా ఫిజికల్ అప్లికేషన్ గెజిటెడ్ సంతకం చే పిచ్చి ఎమ్మార్వో ఆఫీస్ లో ఇవ్వాలని అన్నారు



# ఒకే దేశం, ఒకే ఎన్నిక, మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకించండి.

**-సిపిఐ(ఎం ) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** పార్లమెంట్,రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్నికలు ( జమిలి ఎన్నికలు ) జరగాలన్న రాం నాథ్ కోవింద్ కమిటీ సిఫారసులను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనరసింహారెడ్డి భవన్ లో "జమిలి ఎన్నికలను వ్యతిరేకించండి"అనికోరుతూ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ జమిలి ఎన్నికల వలన డబ్బు చాలా ఆదా అవుతుందని, పదేపదే ఎన్నికల వలన అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని వస్తలేని వాదనను బిజెపి చేస్తుందన్నారు. జమిలి ఎన్నికల నమూనాను అమలు జరిపితే రాజ్యాంగం యొక్క రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యం, సమైక్య విధానాలు దెబ్బతింటాయన్నారు. రాజ్యాంగం యొక్క మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవ నంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటు రాష్ట్ర శాసనసభల ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించడం అంటే అది కొన్ని శాసనసభల కాలపరిమితి ఉదయించేందుకు దారితీస్తుందన్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం పడిపోయి శాసనసభ రద్దు చేయాల్సి వస్తే మిగతా కాలానికి మాత్రమే మద్యంతర ఎన్నిక నిర్వహించబడుతుందని, రాజ్యాంగంలో, ప్రజలు ఐదేళ్ల కాలానికి తమ ప్రతినిధుల్నిప్రజలను ఎన్నుకునే హక్కు పొందపరిచిందనిఅన్నారు. జమిలి ఎన్నికల ప్రతిపాదనలపై కోవింద్ సిఫారసుల వలన ఈ హక్కు ఉల్లంఘన కు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికివిరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదు అని చెప్తు వస్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. గత సంవత్సరం 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని, వీటికి 2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి ఉంది అన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. హిమాచల ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు యాక లక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మేకన బోయినశేఖర్, చిన్నపంగా నరసయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, నాయకులు మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళు లేకున్నా కలత చేందకుండా ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధించిన

**-జాటోత్ బిక్షమను అభినందించి ఘనంగా శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన**

**-భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** కళ్ళు లేకున్నా కలత చెందకుండా పట్టుదలతో చదివి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఉపాధ్యాయినిగా ఎన్నికైన సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం భజన తండాకు చెందిన అందుడైన జాటోత్ బిక్షమును భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గూగుల్ శేఖర్ రెడ్డి తో కలిసి జాటోత్ బిక్షం నివాసానికి వెళ్లి ఘనంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అంధుడైన ఎన్నో అవరోధాలను అవమానాలను అధిగమించి అంద వికలాంగులు దేనిలోనూ తీసుపోలేరని నిరూపించి తన జీవిత ప్రయాణంలో పుట్టుక నుంచి ఎన్నో కష్టాలు ఇబ్బందులు అవంతరాలు వచ్చిన అన్నింటిని ఎదుర్కొని సమాజాన్ని చూడలేని స్థితిలో ఉన్న అందులకు లూయిస్ బ్రెయిలీ ప్రసాదించిన బ్రెయిలీ లిపిని ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి నేడు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఎన్నికై జాటోత్ బిక్షంను వికలాంగుల సమాజం ఆదర్శంగా తీసుకోవాలని పట్టుదల ఉంటే మనిషి దేనినైనా నా సాధించగలడు అనేదానికి జాటోత్ బిక్షం ఓ ఉదాహరణ అని అంధుడైన తన భర్తకు అన్ని విషయాల్లో ప్రోత్సహకం సహకారం అందించి నేడు ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగంలో ఉండేందుకు సహకారం అందించిన జాటోత్ బిక్షం భార్య జాటోతు సైదమ్మ ఎంతోమందికి ఆదర్శప్రాయురాలని ఆమెను భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ పక్షాన ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు సంఘం నూతన జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం జిల్లా నాయకులు మంచాల వెంకన్న సంఘం ఆత్మకూరు మండల నాయకులు ఆరూరి బాబు సంఘం జిల్లా నాయకులు మున్న మధు యాదవ్ తెలంగాణ జన సమితి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి సీనియర్ అంద ప్రభుత్వ ఉపాధ్యాయుడు సోమయ్య కందగట్ల గ్రామ నాయకులు నేరేళ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు

# పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**అక్షర విజేత పెబ్బేర్** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రైడ్ చేశారు. మున్సిపాలిటీ కమిషనర్ ఆదిశేషులు 2023, సంవత్సరంలో 2, 3, 7, 10 వార్డులలో పెయింటింగ్ పనులు కాంట్రాక్టర్ చేయడంతో ఒక్కొక్క బిల్లు 83,930 రూపాయలు అలాంటి మూడు బిల్లులు ఉండడంతో కాంట్రాక్టర్లు బిల్లుల కోసం డబ్బులు డిమాండ్ చేయడంతో 25000, రూపాయలు మున్సిపల్ కమిషనర్ డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ 20 వేలకు ఒప్పుకొని 20000, రూపాయలు కమిషనర్ కు ఇస్తుండగా ఏసీబీ డిఎస్పి బి, కృష్ణ గౌడ్ వారి సిబ్బందితో పట్టుకున్నారు మున్సిపల్ కమిషనర్ ఆదిశేషులు హైదరాబాదులో ఇంటిని కూడా సోదాలు ఏసీబీ అధికారులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .మున్సిపల్ కమిషనర్ ఆదిశేషులను నాంపల్లి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఏసీబీ అధికారి డిఎస్పి కృష్ణా గౌడ్ తెలిపారు



వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రైడ్ చేశారు. మున్సిపాలిటీ కమిషనర్ ఆదిశేషులు 2023, సంవత్సరంలో 2, 3, 7, 10 వార్డులలో పెయింటింగ్ పనులు కాంట్రాక్టర్ చేయడంతో ఒక్కొక్క బిల్లు 83,930 రూపాయలు అలాంటి మూడు బిల్లులు ఉండడంతో కాంట్రాక్టర్లు బిల్లుల కోసం డబ్బులు డిమాండ్ చేయడంతో 25000, రూపాయలు మున్సిపల్ కమిషనర్ డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ 20 వేలకు ఒప్పుకొని 20000, రూపాయలు కమిషనర్ కు ఇస్తుండగా ఏసీబీ డిఎస్పి బి, కృష్ణ గౌడ్ వారి సిబ్బందితో పట్టుకున్నారు మున్సిపల్ కమిషనర్ ఆదిశేషులు హైదరాబాదులో ఇంటిని కూడా సోదాలు ఏసీబీ అధికారులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .మున్సిపల్ కమిషనర్ ఆదిశేషులను నాంపల్లి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఏసీబీ అధికారి డిఎస్పి కృష్ణా గౌడ్ తెలిపారు

# ఏసీబీ వలలో మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు

**-20,000 లంచం తీసుకుంటూ ఏసీబి దొరికిన మున్సిపల్ కమిషనర్ ఆది శేషు**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రైడ్ చేశారు. మున్సిపాలిటీ కమిషనర్ ఆదిశేషులు 2023, సంవత్సరంలో 2, 3, 7, 10 వార్డులలో పెయింటింగ్ పనులు కాంట్రాక్టర్ చేయడంతో ఒక్కొక్క బిల్లు 83,930 రూపాయలు అలాంటి మూడు బిల్లులు ఉండడంతో కాంట్రాక్టర్లు బిల్లుల కోసం డబ్బులు డిమాండ్ చేయడంతో 25000, రూపాయలు మున్సిపల్ కమిషనర్ డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ 20 వేలకు ఒప్పుకొని 20000, రూపాయలు కమిషనర్ కు ఇస్తుండగా ఏసీబీ డిఎస్పి బి, కృష్ణ గౌడ్ వారి సిబ్బందితో పట్టుకున్నారు మున్సిపల్ కమిషనర్ ఆదిశేషులు హైదరాబాదులో ఇంటిని కూడా సోదాలు ఏసీబీ అధికారులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .మున్సిపల్ కమిషనర్ ఆదిశేషులను నాంపల్లి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఏసీబీ అధికారి డిఎస్పి కృష్ణా గౌడ్ తెలిపారు

# గౌరారం గ్రామపంచాయతీని సందర్శించిన ప్రత్యేక అధికారి



అక్షర విజేత పిట్లం. పిట్లం మండలంలోని పలు గ్రామపంచాయతీలను ప్రత్యేక అధికారి సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో మండల ప్రత్యేక అధికారి వామన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ రికార్డులు పరిశీలించి గ్రామ పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా డ్రైనేజీలు శుభ్రత వీధి దీపాలు వంటి సదుపాయాలు కల్పిస్తూ చూడా లని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మహేష్ టెక్నికల్ అసిస్టెంట్ హకీం పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ ఫీల్డ్ అసిస్టెంట్ అంజ గౌడ్ నాయకులు జూపాల శంకర్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24 న బాన్సువాడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అధ్యాపక తల్లిదండ్రుల సమావేశం

అక్షర విజేత బాన్సు వాడ. కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఈనెల 24న గురువారం రోజు ఉదయం 11 గంటలకు విద్యార్థినుల యొక్క "అధ్యాపక తల్లిదండ్రుల సమావేశం"పి టీఎం నిర్వహించబోతున్నామని కళాశాల ప్రిన్సిపాల్ అసద్ ఫారూఖ్ తెలిపారు...

విద్యార్థినుల యొక్క తల్లిదండ్రులు సమావేశానికి హాజరై కళాశాలలో విద్యార్థినుల యొక్క చదువు , హాజరు , సిలబస్, నడవడిక , క్రమశిక్షణ, తదితర విషయాలను తెలుసుకోగలరని ప్రిన్సిపాల్ తెలిపారు....

# కాగజ్ నగర్ లో ఉచిత కంటి వైద్యశిబిరం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో మంగళవారం ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరానికి హాజరైన 51 మందిని పరీక్షించగా 38 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉండడంతో వారికి విడతల వారీగా ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యులు, రోగులు పాల్గొన్నారు.

# తూతు మంత్రంగా నంగునూరు మండల పరిషత్ ప్రత్యేక సమావేశం

**- ఖళీ కుర్చీలతో దర్శనమిస్తున్న మండల పరిషత్ ప్రత్యేక సమావేశం**

**-అధికారులు గైర్హాజర్, సమయపాలన పాటించకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేసిన చేసిన డిపిఓ దేవకి దేవి**



అక్షర విజేత నంగునూరు:- సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మండల పరిషత్ ప్రత్యేక సమావేశం మంగళవారం రోజు ఎంపీడీవో లక్ష్మప్ప అధ్యక్షత నా నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి నంగునూరు మండలం స్పెషల్ ఆఫీసర్ జిల్లా అధికారి డిపిఓ దేవ కి దేవి పాల్గొని మాట్లాడుతూ అధికారుల గైర్ హాజరు, అధికారులు సమయపాలన పాటించకపోవడంపై అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది పంచాయతి సెక్రటరీలు గ్రామపంచా యతీలో స్థానికంగా ఉన్న సమస్యల పట్ల, తడి చెత్త పొడి చెత్త, విధి దీపాలు నిర్వాహణ రక్షిత మంచినీరు సరఫరా, క్లోరినేషన్ పై సీరియస్ గా పని చేయాలని అన్నారు ,ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు వరి శాఖల పనితీరుపై సమస్యల పైన పనుల పురోగతిపై వివరించడం జరిగింది ఎమ్మార్వో సరిత మాట్లాడుతా రేషన్ డీలర్ల ద్వారా నాణ్యమైన రేషన్ బియ్యం అందించడం జరుగుతుందని నిరంతర పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అదేవిధంగా ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్ నేపథ్య లో గ్రాడ్యుయేషన్ కంప్లీట్ చేసి యువత ఓటు హక్కు నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు గ్రామాల నుండి యువత ద్వారామండల వ్యవసాయ శాఖ అధికారి గీత మాట్లాడుతూ ఇప్పటివరకు రైతు రుణమాఫీ మండలంలో 5108 మందిరైతులకు కి జరిగిందని ప్రభుత్వ రెండక్షల పైన వున్నా రైతులకు త్వరలో విడుదలవారీగా రుణమాఫీ వర్తిస్తుందని ఆధార్లో పాస్ బుక్ లో బ్యాంక్ అకౌంట్ లో పేర్లు తప్పుగా ఉండడం వల్ల కొంత మంది రైతులకు రుణమాఫీ జరగలేదని అన్నారు వడ్ల కొనుగోలు రెండు రోజుల్లో ప్రారంభిస్తామని అన్నారు మండల విద్యాశాఖ అధికారి దేశి రెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠశాల స్కిమ్ ద్వారా పాఠశాలలో ఐహెచ్ఎల్, వాటర్ సదుపాయం పెండింగ్ పనులు కంప్లీట్ చేయడం జరిగిందని ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎలక్షన్ నేపథ్యంలో 2021 సంవత్సరంలోపు గ్రాడ్యుయేట్ కంప్లీట్ చేసుకున్న యువత అందరు కూడా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు హార్టికల్చర్ ఐసిడిఎస్, హెల్త్,ఆర్డబ్ల్యూఎస్, మత్స్య శాఖ అధికారులు వారి పనితీరు,పెండింగ్ పనుల పురోగతి పైన వివరించారు ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ కొల రమేష్ గౌడ్ మాట్లాడుతూ అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తూ వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభించకపోవడతో రైతులు ధాన్యాన్ని దళార్లకు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోతున్నారని ప్రభుత్వం, అధికారులు వెంటనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికుల కష్టాలు కలెక్టర్ కు పట్టవా

**-9 నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు.**

**-వివక్ష చూపకుండా ఉద్యోగ భద్రత కల్పించండి.**

**-లంచాలు తీసుకున్నారు ఇప్పటికీ కావాలంటున్నారు.**

**-పలుమార్లు ఫిర్యాది చేసిన పట్టించుకోని కలెక్టర్.**

**- లంచం ఇస్తేనే జీతం. ఇబ్బందుల్లో కార్మికులు**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. వనపర్తి మున్సిపల్ కార్మికుల తొమ్మిది నెలల నుంచి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకోని పాలకులు పలుమార్లు కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కలెక్టర్ స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి అధికారులు కార్మికుల పట్ల వివక్షత చూపుతూ. లంచాలు ఆశిస్తున్న మున్సిపల్ పరిశుద్ధ కార్మికులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు సూర్యుని కంటే ముందే నిద్ర లేచి. పట్టణాన్ని శుభ్రం చేసేవారి ఇంట్లో ఇంకా వెలుగు చిమ్మలేదు. అర్ధాకలితో జబ్బులతో జీవితాన్ని నెట్టుకొస్తున్న దయానియా స్థితి వారిది అలాంటి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో పాలకులు అధికారం లంచం డిమాండ్ చేస్తూ ఇప్పటికి ఇబ్బందుల గురిచేస్తున్నారు కార్మికుల పట్ల వివక్షత చూపుతూ ఉద్యోగ భద్రత లేక లంచాలు ఇవ్వలేక పలుమార్లు వనపర్తి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కలెక్టర్ స్పందించకపోవడంతో దయానియస్థితిలో కార్మికులు. వనపర్తి మున్సిపల్ పరిశుద్ధ కార్మికుల పరిస్థితి 9 నెలలుగా వేతనాలు లేక మున్సిపల్ ఎదుట సమ్మె నిర్వహిస్తున్న పట్టించుకోని వైనం ఉద్యోగం కోసం మూడు సంవత్సరాల క్రితం లంచాలు తీసుకొని పారిశుద్ధ కార్మికులకు తాత్కాలిక ప్రతిపాదికంగ మున్సిపాలిటీలోని శానిటేషన్ సెక్షన్లో విధుల్లోకి తీసుకున్నారు కానీ ఇప్పటివరకు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు సమయానికి జీతాలు చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు గతంలో జీతాల కోసం శానిటేషన్ అధికారికి లంచం కింద పదివేల రూపాయలు ప్రతి కార్మికులు చెల్లించామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక ఎస్సీ కౌన్సిలర్ కొత్త మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడిన తర్వాత మీ ఉద్యోగాలు భద్రత కల్పిస్తామని ప్రతి కార్మికుడు 20 వేల రూపాయల లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్మికులు లంచం ఇవ్వకపోవడంతో శానిటేషన్ అధికారులతో కుమ్మక్కై తమ జీవితాలు ఆలస్యం అయ్యేటట్టు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లంచం అవినీతిపై సామాజిక కార్యకర్త లోక అదాలత్ లో కేసు వేశారని కోర్టులో నడుస్తుందని వారన్నారు. ఈ విషయంపై వనపర్తి జిల్లా కలెక్టర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఆయన స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తొమ్మిది నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా అధికారులు పాలకులు పారిశుద్ధ కార్మికులపై వివక్షత చూపుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే జీతాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు వివక్ష చూపకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు రాజకీయ పార్టీలు నేతలు వివిధ ప్రజా సంఘాలు నాయకులు సంఘీభావం తెలియజేస్తున్నారు కానీ అధికారులు పాలకులు పారిశుద్ధ కార్మికుల సమస్యలపై స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయాలని పరిశు ద్ధ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు

# నల్లలో నీళ్లు రాకుండా బిల్లు కట్టాల్సిందే..!

**-దౌర్జన్యంగా నల్ల బిల్లు వసూలు.**

**-తాగి దురుసుగా ప్రవర్తిస్తున్న లైన్మెన్లు**





అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. వనపర్తి పట్టణం బసవన్న గడ్డ ప్రాంతంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా మున్సిపల్ లైన్మాన్ లు దౌర్జన్యంతో నల్ల లో నీళ్లు రాకుండా బిల్లు కట్టాల్సిందేనని బసవన్న గడ్డ నాచహల్లి రాజు సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి మా ఇంటి దగ్గర కళాయి నీళ్లు రాక తీవ్ర ఇబ్బందుల గురయ్యామని. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన. నల్ల కనెక్షన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన తన సొంత ఖర్చుతో నల్ల కనెక్షన్ కొరకు పైప్ లైన్ ఏర్పాటు కొరకు గుంతలు తవ్వేమని సుమారు 6000 రూపాయలు ఖర్చు అయిపోయావని కుంతలు తొవ్విన దగ్గర నల్ల కనెక్షన్ పైప్ లైన్ లేకపోవడంతో ఖర్చు ఎంత వృధాగా అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు పాలకులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఇప్పటివరకు స్పందించలేదని అన్నారు లైన్మెన్లు దౌర్జన్యంగా నల్ల బిల్లు వసూళ్ల కొరకు దాడికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఆ విషయం చెప్పినా కుళాయిలో నీళ్లు వచ్చిన రాకుండా నల్ల బిల్లు కట్టాల్సిందేనని దౌర్జన్యం చేసి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మద్యం మత్తులో మున్సిపల్ లైన్మెన్లు టార్గెట్ కొరకు సామాన్య ప్రజలు కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే మున్సిపల్ లైన్మెన్ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించి నల్ల బిల్లు వసూలు చేయాలని వారు డిమాండ్ చేశారు నీళ్లు రాకపోయినా నల్ల బిల్లు కట్టాల్సిందేనా అని ప్రశ్నించారు..

# యువత వ్యసనములపై - అద్భుతమైన బైబిల్ ఆధారిత కౌన్సిలింగ్ ట్రైనింగ్ ఒక దిన సెమినార్

-సూర్యాపేట డీయస్.స్పీ. జి రవి

- ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి

-రెవ. డా. యం. టైటస్ నిర్మల్ కుమార్

-లైఫ్ ఛాలెంజ్ ఇండియా,ఆంధ్ర , తెలంగాణా కో - ఆర్డినేటర్ బిషప్ దుర్గం ప్రభాకర్

-సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** పట్టణ కేంద్రం నందు ఎల్ -షడ్డాయి (ఐ. పి. సి ) ప్రార్ధన మందిరం తాళ్లగడ్డ లో జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో యువత వ్యసనములపై - బైబిల్ ఆధారిత కౌన్సిలింగ్ ట్రయినింగ్ ఒక దిన సెమినార్ "లైఫ్ ఛాలెంజ్ - ఇండియా" ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధి గా సూర్యాపేట డి.యస్. పి. జి. రవి పాల్గొని మాట్లాడుతూ యువత ను సన్మార్గం లో నడిపించే ఈ పోగ్రాం ను అభినందిస్తూ, మేము కూడా మా డిపార్ట్మెంట్ ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నామని, మేము చేసే ఈ పనిలో పాస్టర్స్ వారు కూడా ఈ అవగాహనా సదస్సు నిర్వహించడం ఎంతో హర్షనీయం అనీ అన్నారు.బిషప్ రెవ. డా. యం. టైటస్ నిర్మల్ కుమార్ మరియు యస్. క్రాంతి కుమార్ ఆంధ్రప్రదేశ్ %ఠ% తెలంగాణా రాష్ట్రాల ట్రైనింగ్ కో - ఆర్డినేటర్ లు వ్యసనమలతో పోరాడే వారికి సహాయం చేద్దామా? రండి.దేశ యువతను కాపాడుకుందాం అనే ఆలోచన తో అద్భుతమైన ఒక దిన సెమినార్ మూడు ప్రాముఖ్యమైన అంశముల ద్వారా ట్రైనింగ్ వ్యసనము నుండి కోలుకొనుట, సంపూర్ణ రూపంతరం, శిష్య రికం ద్వారా మార్పు చెందుతారని అన్నారు ,నేటి భారతదేశంలో యవ్వనస్థులు మత్తు పదారర్ధములకు బానిసలై 19% యువకులు, 8% మహిళలు విచ్చలవిడిగా మత్తు పదార్ధములు, డ్రగ్స్, మద్యం, గంజాయి, గుట్కా సేవిస్తూన్నారని వీటి ద్వారా 60% నుండి 70% వరకు గృహహింసలు, విద్యార్థుల లో సెల్ ఫోన్ లకు బానిసలై అస్లీల దృశ్యాలు చూస్తూ,వారి బంగారు బౌషతును నిర్లక్ష్యం చేస్తూ పాడైపోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో పాస్టర్స్ గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్ (డబ్ల్యూ.యం. ఈ )ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రల డైరెక్టర్,సూర్యాపేట పట్టణ పాస్టర్స్ ఫెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ సువార్త చర్చ్ ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రల కో - ఆర్డినేటర్, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు సూర్యాపేట జిల్లా డి. యం. డబ్ల్యూ. సి. ఉపాధ్యక్షులు, రెవ. డా. జలగం జేమ్స్ సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు,రెవ. డా. బొక్క ఏలీయా రాజు, రెవ. డా. పంది మార్కు, పాస్టర్ కొండేటి లాజర్,పాస్టర్ ఉటుకూరి రాజు, పాస్టర్ గుంటూరు బాబు రావు,దాదాపు 55 మంది పాస్టర్స్ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ పట్టణానికి పట్టపగలే అక్రమ ఇసుక రవాణా

-ఆకేరు వాగును అడ్డగా చేసుకొని అక్రమ ఇసుక దందా చేస్తున్న అక్రమదారులు

-పట్టించుకోని రెవెన్యూ అధికారులు -అధికారులకు సమాచారం ఇచ్చినా కూడా, ఇసుక సూరులకు అధికారులే సమాచారం చేరవేసి ట్రాక్టర్లను తప్పిస్తున్నారని ఆరోపణలు -ఇసుక రవాణా పై అధికారుల తీరు మారేది ఎప్పుడు...?

- అక్రమ ఇసుక రవాణా ఆగేది ఎన్నడు అంటున్న స్థానిక ప్రజలు

-ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న స్థానిక ప్రజలు



**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి** తొర్రూరు పట్టణ కేంద్రంలో ఇసుకను అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా పట్టపగలే ఇసుకను ఇసుక సూరులు తరలిస్తున్నారు. రెవిన్యూ అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదని స్థానికులు పలుచోట్ల చర్చించుకుంటున్నారు. ఎవరైనా అధికారులకు సమాచారం అందించిన వెంటనే అక్రమ ఇసుక రవాణా చేసే అక్రమార్కులకు అధికారులే ఫోన్ చేసి, ట్రాక్టర్లను తప్పించుకోమని చెబుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రవాణా పై ఉక్కు పాదం మోపాలని ఒక వైపు చెబుతున్న అధికారుల తీరు మాత్రం" కంచ చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై రెవిన్యూ అధికారులని వివరణ అడిగితే ఎలాంటి అనుమతులు లేవని చెప్పుకు రావడం విడ్డూరంగా ఉంది. అక్రమ ఇసుక రవాణా చేసే టాక్టర్లకు నెంబర్ ప్లేట్లు కూడా లేకుండా పగలు రేయి తేడా లేకుండా, మడిపల్లి, కంటాయపాలెం, నెల్లికుదురు మండలం, బ్రాహ్మణ కొత్తపల్లి, నరసింహుల పేట మండలం కొమ్ములవంచ గ్రామాల మీదుగా దాదాపు 20 నుండి 40 ట్రాక్టర్లకు పైబడి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఆకేరు వాగులో నీరు ఉన్నప్పటికీ నీటి నుండే ఇసుకను తోడి వేస్తున్నారు. ఇలాంటి అక్రమ దందాలకు అధికారుల అండదండలే పుష్కలంగా ఉన్నాయంటూ, గుసగుసలడుతున్నారు. ఇసుక అక్రమ రవాణా ఈ విధంగానే కొనసాగిస్తే భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతుల కుటుంబాలు రోడ్డున పడే రోజు దగ్గర్లోనే ఉన్నాయని , ఆకేరు వాగు పక్కన ఉన్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తొర్రూర్ రెవిన్యూ అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ స్పందించి, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి, అక్రమ ఇసుక రవాణాకు, కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని స్థానికులు భావిస్తున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే..?.

# రక్తదానం చేసిన ప్రణీథి ఫౌండేషన్ సభ్యుడు ఉమేష్



**అక్షర విజేత:చిగురుమామిడి:** ఒకరు మరొకరికి ఇవ్వగలిగే అమూల్యమైన బహుమతుల్లో ఒకటి రక్తం చేయడం. అలాంటిది ఎవరికైనా అత్యవసరమై ఆపద అనగానే మంచి మనసు తో ముందుకొచ్చి రక్తదానం చేయడం కూడా ముఖ్యం.అలాంటి అత్యవసర సమయాలలో రక్త దానం చేయడానికి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామానికి కు చెందిన ప్రణీథి ఫౌండేషన్ సభ్యులు ముందుంటారు.సామాజిక సేవతోనే మనం జీవిస్తున్న ఈ సమాజానికి మనవంతు కొంత సహాయం అందించగలం అని ప్రణథి ఫౌండేషన్ ను స్థాపించి గ్రామంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.మంగళవారం కరీంనగర్ లోని ఓ ఆసుపత్రిలో ఓ పేషెంట్ కి ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరం ఉందని వైద్యులు తెలపగా ప్రణథి ఫౌండేషన్ సభ్యుడు బోయిని ఉమేష్ తన జన్మదినం అయినప్పటికీ స్పందించి రక్తదానం చేశాడు.ఇలా రక్తం దానం చేయడం తనకు సంతోషాన్ని కలిగిస్తుందని ఆనందం వ్యక్తం చేశాడు.ఇప్పటివరకు ఉమేష్ ఆరు సార్లు పలు సందర్భాల్లో రక్తదానం చేశానని తెలిపాడు.ఈ సందర్భంగా ప్రణథి ఫౌండేషన్ సభ్యులు పిల్లి తిరుపతి,కుంభం నవీన్,బోయిని సంపత్,వంశీకృష్ణ ఉమేష్ ను అభినందించారు.

# పిట్లం అంగన్వాడి సెంటర్ వన్ తనిఖీ చేసిన డిస్టిక్ కోఆర్డినేటర్



**అక్షర విజేత పిట్లం.** అంగన్వాడి సెంటర్ వన్ ను యు ఎన్ ఐ సి ఈ ఎఫ్ డిస్టిక్ కో ఆర్డినేటర్ విజయ్ పాల్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు అంగన్వాడి సెంటర్ వన్ పరిధిలోని ఆయా ఇంటింటికి తిరుగుతూ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు గుడ్లు పాలు పౌష్టికాహారం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ప్రతినెల బరువును ఎత్తు కరెక్ట్ కొలవాలని సంబంధించిన పోశాక ఆహారం గుడ్డు పాలు అందించాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రాధ ఆయా పిల్లల పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డలోఆంజనేయ స్వామికి

# పంచామృతం అభిషేక కార్యక్రమం

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** మన బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును మంగళవారం సమయము జరిగినది,కార్యక్రమానికి సహకరించినవారుటీ ఈ రాఘవేంద్ర గౌడ్ ధర్మపత్ని త్రివేణి దంపతులు, శ్రీ కోగంటి రంగా రామానుజన్ ధర్మపత్ని నీరజావల్లి దంపతులు, కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్. వేముల నరసింహారావు.కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు యరగాని పూర్ణ, ఆకుల గురవయ్య, శ్రీనివాస్ రావు, అంజయ్య, వెంకన్న, చంద్రశేఖర్, సత్యనారాయణ, సక్కుబయమ్మ, లక్ష్మి, సరస్వతి, కవిత, నికిత, మరియు

ఆలయ సిబ్బంది,జి గోవింద్ రెడ్డి, వై కిరణ్ గౌడ్, వై రమేష్, వై ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు పాల్గొన్నారు.

# అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు నోట్ బుక్స్ పెన్నులు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ!!





**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, నోట్ బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పలకలు విద్యార్థిని విద్యార్థులకు అక్షయ ఫౌండేషన్ సభ్యులు సురేష్ యాదవ్ ,మహేష్, సాయి, భాను పవన్, మింటూ, రోహిత్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరికెల వెంకటేశం, సరిత, జ్యోతి, సంధ్యారాణి, గౌస్ ఉద్దీన్, రాజు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రులు బొల్లెద్దు అశోక్, బొల్లెద్దు రాజేందర్ వారి అమ్మ కీర్తిశేషులు బొల్లెద్దు వెంకట్ రాములు సతీమణి కీర్తిశేషులు బొల్లెద్దు తిరుపతమ్మ దశదిన



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి కార్యక్రమం అంతటి విజయ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించగా హాజరై వారి చిత్రపటానికి అంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి నివాళులర్పించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఏఐసిసి మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ సెక్రెటరీ కొప్పుల వీణరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజాద్ అలీ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు,పట్టణ కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి సంతాపం తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో బాల్య మిత్రులందరూ పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



అక్షర విజేత కొండపాక కొండపాక మండల కేంద్రానికి చెందిన యామ నవీన్ 25000 రూపాయలు. వి. కనకయ్య 60 వేల రూపాయలు . జి కృష్ణ 45 వేల రూపాయలు. సునీత 19,500 రూపాయల చెక్కులను బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సింగాటం రాములు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది . పార్టీ కార్యకర్తలు మంతెన యాదగిరి మంతెన నాగరాజు బైరోజు నరసింహాచారి పోయిల శ్రీనివాస్ రేపాక స్వామి చెన రమేష్ మేడిపల్లి ఎల్లయ్య పర్వతోజు సుధాకర్ పాల్గొనడం జరిగింది.

## గ్రామస్తులతో పోలీసుల సమావేశం



అక్షర విజేతవాజేడు ఉదయం గౌరవ ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వెంకటాపురం సిఐ బండారి కుమార్, వాజేడు పోలీస్ స్టేషన్ రుద్రరాపు హరీష్ ఆధ్వర్యంలో గుమ్మడిదొడ్డి గ్రామం నందు గ్రామస్తులతో మీటింగ్ ఏర్పాటు చేసి,వారి సమస్యలను తెలుసుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో గుమ్మడిదొడ్డి మాజీ సర్పంచ్ జానకి రమణ, గుమ్మడిదొడ్డి పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలతో సమావేశం



అక్షర విజేత వాజేవాజేడు వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఆశా కార్యకర్తలకు వైద్యాధికారుల చేతులు మీదుగా సర్వే రికార్డులు,కిట్టు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు కొమరం మహేందర్,మధుకర్,యోహిత, హెల్త్ సూపర్వైజర్స్ వెంకటరమణ, కోటిరెడ్డి,ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## చదరంగంలో సత్తా చాటుతున్న గిరిజన విద్యార్థిని పల్లవి.

**-అంతర్జాతీయ రేటింగ్ లో 1403 ర్యాంక్.**



అక్షర విజేత బోనకల్ : చదువుతోపాటు చందరంగం లో రాణిస్తూ పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదంటూ నిరూపిస్తుంది ఒక పేద గిరిజన విద్యార్థిని... ఎర్రుపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన వ్యవసాయం చేసుకొని జీవనం కొనసాగించే బానోతు శ్రీనివాసరావు- జ్యోతి ల కుమార్తె బానోతు పల్లవి చదువుతోపాటు తనకి ఇష్టమైన చదరంగం ఆటలో దూసుకుపోతుంది.. ఇటీవల ఖమ్మం నగరంలో జరిగిన చదరంగం క్రీడా పోటీల్లో పాల్గొని 1403 అంతర్జాతీయ రేటింగ్ తో తన సత్తా చాటుకుంది. మహబూబాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వీరికి ప్రభుత్వం శిక్షణ ఇప్పిస్తుంది. చదరంగంలో రాణిస్తున్న పల్లవిని ఉపాధ్యాయులు గ్రామస్తులు,పలువురు అభినందిస్తున్నారు.

## బకాయిలు చెల్లించాలి... పి ఆర్ సి ప్రకటించాలి

**-తపస్ జిల్లా అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి**



అక్షర విజేత కొండపాక పెండింగ్ లో ఉన్న ఐదు బకాయిలను వెంటనే చెల్లించాలని , పి ఆర్ సి ని ప్రకటించాలని తపస్ జిల్లా అధ్యక్షుడు ఊడెం రఘువర్ధన్ రెడ్డి కోరారు. తపస్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ ధర్మ గ్రహ దీక్షలో భాగంగా మంగళవారం మండల అధ్యక్షులు బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలలో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. కొండపాక లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి పెంచాల్సిన కరువు బత్యాన్ని దాదాపు రెండున్నర సంవత్సరాల నుంచి ప్రభుత్వం చెల్లించక పోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయులు పెరిగిన ధరలతో, ఆర్థిక భారంతో ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వ వెంటనే పెండింగ్ లో ఉన్న ఐదు కరువు భత్యాలను ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చకపోవడంతో నిరసనగానే అన్ని పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేపట్టామని, అదేవిధంగా 28 నాడు తహసిల్దారులకు విజ్ఞాపన పత్రాన్ని అందజేస్తామని పేర్కొన్నాడు. నవంబర్ ఐదున జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి పండుగకు ముందు పండుగ సందర్భంగా డిఏ ప్రకటిస్తున్నామని ఉద్యోగ ఉపాధ్యాయులను తీవ్ర నిరాశకు గురి చేస్తున్న ప్రభుత్వం ఈనెల 26 న నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో డిఎ, పిఆర్సిలపై స్పష్టమైనటువంటి ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్యల పరిష్కారం చేయకపోతే పరిష్కారం అయ్యేవరకు అనేక రూపాల్లో తమ నిరసన కార్యక్రమాలను తెలియజేస్తామని, ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామన్నారు. మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో అన్న బ్యాగులు ధరించి తమ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నర్సిరెడ్డి బందారంలో, రాష్ట్ర బాధ్యులు మహేందర్ రెడ్డి తిమ్మారెడ్డి పల్లి పాఠశాలలలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కార్మిక,కర్షకులకు అండగా నిలిచేది ఎర్రజెండానే....

**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య**




అక్షర విజేత కొండపాక కుకునూరుపల్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తు ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తు కార్మికులకు,కర్షకులకు, నిరుపేదలకు అండగా నిలిచేది ఎర్రజెండా నేనని ఎర్ర జెండా కార్మిక కర్షక నిరుపేదల విముక్తి కోసం నిర్వహించే పోరాటాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య పిలుపునిచ్చారు.మంగళవారం రోజున మీసా అయిలయ్య, యం.పోశయ్య అధ్యక్షతన మంగోల్,మేదినిపూర్ సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ మాత్ పల్లీ,మంగోల్లో జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా అమ్ముల బాల్ నర్సయ్య పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో తమ రెక్కల కష్టంతో చెమటోడ్చి సంపదను సృష్టించే కార్మిక,కర్షకులను నిరుపేదలు అడుగడుగునా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమ దోపిడీకి గురిచేస్తున్నయన్నారు. ప్రైవేటీకరణ, కార్పొరేట్ విధానాల ను అనుసరిస్తూ దోపిడీదారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండతో కార్మికుల,కర్షకుల హక్కులను కాలరాస్తున్నాయని దీన్ని వ్యతిరేకిస్తూ కార్మికులకు కర్షకులకు వీరికి అండగా నిలిచేది ఒక్కటే ఎర్రజెండా సిపిఎం పార్టీ ఏనని అన్నారు.ఈ సిపిఎం ఎర్రజెండాను గుండెలకు అద్దుకొని సిపిఎం,సిఐటియు నిర్వహించే పోరాటాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని పోరాడాలని పిలుపునిచ్చారు. అలా పోరాడిన నాడే మన కార్మికుల,కర్షకుల నిరుపేదల కష్టాలు దూరమవుతాయని అన్నారు.ఇందిరమ్మ కమిటీలు అంటే ప్రజలకు అనుకూలమై ఉండాలి ఆ కమిటీలన్ని కాంగ్రేస్ గ్రామ కమిటీలుగా ఉన్నాయని,వెంటనే కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంగోల్,మేదినిపూర్,మాత్ పల్లీ గ్రామలలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలపైన సిపిఎం,సిఐటీయు కార్యకర్తలు గ్రామంలో ఐక్యంగా ఉండి ప్రజల మద్దతుతో పోరాటాలతో గ్రామ సమస్యలను పరిష్కరించుకోవలన్నారు.మంగోల్ శాఖ కార్యదర్శిగా మీస అయిలయ్య తిరిగి సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగాఎన్నుకోవడం జరిగింది. గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జిగా గొల్లపల్లి బాలగౌడ్ ను ఎన్నుకున్నారు. మాత్పల్లి,మేదినిపూర్ నూతన శాఖ కార్యదర్శిగా యం.పోశయ్యను ఎన్నుకోవడం జరిగింది.ఈ మహాసభలో మండల కమిటీ సభ్యులు తటోజు రవీంద్ర చారి,శాఖల సభ్యులు రాజయ్య, రాజు,యూసుఫ్, మల్లయ్య,బాలనర్సయ్య,భూమయ్య,బాలమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలో కలుపు నివారణకు అవగాహన సదస్సు : సేల్స్ ఆఫీసర్ ప్రసాద్ రెడ్డి

అక్షర విజేత కొండపాక చిన్నకోడూరు మండల కేంద్రం చౌడారం గ్రామంలో ట్రాక్టర్ బ్రాండ్ ఇన్సక్టిసైడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటలో టోరీ సూపర్ అనే కొత్త గడ్డి మందు రైతుల సమక్షంలో ఆవిష్కరించారు. కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ టోరీ సూపర్ అనే గడ్డి మందును మొక్కజొన్నలో పిచికారీ చేయడం వలన అన్ని రకాల గడ్డి జాతుల మొక్కలు చనిపోవడం జరుగుతుంది అని తెలిపారు. మొక్కజొన్న పంటలో గడ్డి మందులు పిచికారీ చేసే సమయంలో కలుపు మందు కలుపుకునే విధానం కూడా మార్కెట్లో దొరికే వివిధ మందులతో పోలిస్తే చాలా సులువుగా కలుపుకోవచ్చు అని అన్నారు. ట్రాక్టర్ బ్రాండ్ ఇన్సక్టిసైడ్ ఇండియా కంపెనీ సేల్స్ ఆఫీసర్ డి. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ మందు ఎకరానికి 600 గ్రాముల చొప్పున వాడుకోవాలని మరియు గడ్డి మందును పిచికారీ చేసే సమయంలో తీసుకోవాలి జాగ్రత్తలు సూచనలు రైతులకు తెలియచేయడం జరిగింది.



# ఘనంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విజయోత్సవ సభ

**-రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్'ని సన్మానించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.**



అక్షర విజేతవాజేడు హైదరాబాద్ లోనిబీ శోభా గెస్ట్ హౌస్'లో నిర్వహించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విజయోత్సవ ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి అచ్చునూరి కిషన్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా నుంచి టీమ్ సభ్యులు వెళ్లి ముందుగా తీన్మార్ మల్లన్న'ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ.. ములుగు జిల్లాలో సామాన్య ప్రజలకు అండగా నిలిచి వారికి భరోసానిచ్చే నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. మీకు ఎలాంటి ఇబ్బందులూ వచ్చిన మీకు నేను అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈరోజు ఎమ్మెల్సీ గెలుపు అనేది టీమ్ సభ్యులైన మీ అందరి కృషినే అని కొనియాడారు.

తదనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గెలుపు కోసం, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ములుగు జిల్లా ఇంఛార్జ్'గా క్రియాశీల పాత్ర వహించి ములుగు జిల్లా నుంచి అత్యధికంగా ఓటింగ్ శాతాన్ని తీసుకురావడంలో అహర్నిశలు కృషి చేసిన రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్'ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శాలువా'తో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మార్తా శ్రీనివాస్, బొల్లె రమేష్, ముత్తెబోయిన ప్రసాద్, దురశెట్టి విజయ్ కుమార్, సిపతి రాజు, బండి వంశీ కృష్ణ, స్వామి, మోహన్ దాస్, జిల్లా, మండల టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడిఎంఎస్ సంస్థపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేదే లేదు

**- భారతదేశ వ్యాప్తంగా 1500 షోరూమ్ లతో దూసుకుపోతున్న సంస్థ**

**- భారతదేశంలో చోట్ల మ్యాన్ ఫ్యాక్చరింగ్ ప్లాంట్ లు**

**-ఏడిఎంఎస్ డిస్ట్రిబ్యూటర్ జోడు యాకన్న**



అక్షర విజేత మరిపెడ:- మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏడిఎంఎస్ సంస్థపై కావాలని కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని వారిని సహించేదే లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏ డి ఎం ఎస్ డిస్ట్రిబ్యూటర్ జోడు యాకన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్యాన్ని నివారిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ ముందు సాగుతున్న ఎడిఎంఎస్ సంస్థ దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక ప్రభుత్వం ఏడిఎంఎస్ ఎలక్ట్రిక్ వాహనాలకు బెస్ట్ ఫేపెస్ట్ వెహికల్ బెస్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ అవార్డు అందుకుందని వారు గుర్తు చేశారు. ఇప్పటివరకు భారతదేశ వ్యాప్తంగా లక్ష 30 వేల వాహనాలను విక్రయించామని వారు తెలిపారు.

మా సంస్థపై కొంతమంది గిట్టని వారు చేస్తున్న అసత్యపు ప్రచారాలను నమ్మవద్దని ఎడిఎంఎస్ యాజమాన్యం తమ ఆరుగురిని చేర్పిస్తే బైక్ ఇస్తామనే మేము ఎక్కడ చెప్పలేదని మా కంపెనీలో అలాంటి నిబంధనలు లేవన్నారు.

# ఏడు కిలోల గంజాయి పట్టుకున్న ఖానాపురం పోలీసులు



అక్షర విజేత నర్సంపేట/ఖానాపూర్ ఏసై రఘుపతి వారి సిబ్బంది తో ఖానాపూర్ గ్రామం నుండి బుధరావుపేట కు పెట్రోలింగ్ నిమిత్తం వెళుండగా మార్గ మధ్యలో విజేత ఐటిఐ కాలేజీ వద్ద వడ్డే రాజశేఖర్ కిరణం షాప్ వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగుతుండగా అనుమానము వచ్చి వారిని పంచుల సమక్షంలో విచారించగ వారు వారి పేర్లు అప్కా నాగేశ్వర్ రావు అలియాస్ నాగేష్,చిట్టీ, వయస్సు: 42 సంవత్సరాలు వృత్తి: ఆటో డ్రైవర్, మారయిగూడెం, మం: దుమ్ముగూడెం, జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం నుప కృష్ణ, వయస్సు : 25 సంవత్సరాలు ,ఎస్ టీ కోయ, వృత్తి వ్యవసాయం గ్రామం మారాయిగూడెం, మం కుంట, చత్తిస్ ఘడ్ రాష్టం నుండి అక్రమంగా ఏండు గంజాయి ని వరంగల్ రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ ల లో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముట కొరకు వెళ్తుండగా వారిని అదుపులోకి తీసుకోగ వారి వద్ద నుండి 7 కిలోల 760 గ్రాముల సుమారు 1,94,000 విలువ గలది రెండు సెల్ ఫోన్ లు వారి వద్ద నుండి సీజ్ చేయునైనది ఈ కార్యక్రమంలో ఎస్సై రఘుపతి వారి సిబ్బంది పాల్గొన్నారు

# ఏజెన్సీ ప్రాంతంలో వలస నిరోధక చట్టాన్ని అమలు చేయాలి

**– ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**



అక్షర విజేత వెంకటాపురం(నూగురు ) మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల పరిపాలనకు వర్తింపజేశాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుఏజెన్సీ ప్రాంతాలలో రాష్ట్ర గవర్నర్ తో సంప్రదించి ఆదివాసుల అభివృద్ధి,శాంతి భద్రతలు,నిబంధనలు రూపొందించడానికి రాష్ట్ర గవర్నర్ అధికారి ఇవ్వడం జరిగిందని అన్నారు. 1959లో షెడ్యూల్డ్ ఏరియా ల్యాండ్ ట్రాన్స్ఫర్స్ రెగ్యులేషన్ యాక్టు అమల్లోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా రాతపూర్వక ఒప్పందంతో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న స్థిరాస్తులను ఆదివాసుల నుండి బదిలీ చేయడాన్ని నిషేధించిందని అన్నారు. 1959 చట్టాన్ని సవర్ణ చేసి 1970 చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చి ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు అనుకూలంగా భూమి బదిలీ చేయడానికి పూర్తిగా నిషేధించిందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన గ్రామాల పరిధిలో విచ్చలవిడిగా ప్రభుత్వ భూములను గిరిజనేతరులు కబ్జా చేస్తున్నారని మండిపడ్డారు. వలస గిరిజనేతరులు రాజకీయ అండదండలతో ఏజెన్సీలోకి వలసలు వచ్చి వ్యాపారాలు చేసి వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను, ఆదివాసి భూములను కబ్జా చేశారని వాపోయారు. గిరిజనేతరుల వలసలను అడ్డుకోవాల్సిన ఐటీడీఏ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులపై ఆదివాసి జీవన విధానాన్ని సాంస్కృతి సాంప్రదాయాలు విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసి జీవన మరణం పోరాటంలోకి నెట్టివేసిందని ఆదివాసి చట్టాలను కాపాడుతామని చెబుతూనే ఏజెన్సీ ప్రాంతంలో గిరినేతరులకు హక్కులు కల్పించడానికి ఈ తెలంగాణ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన అన్నారు.గిరిజనేతరులు వలసలు వచ్చి నివాసాలు ఏర్పాటు చేసుకొని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ నిత్యవసర వస్తువులను అధిక ధరలు అమ్ముతూ కోట్ల రూపాయలు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. వలస గిరిజనేతరుల దాడులతో మనుగడ కోల్పోతున్న ఆదివాసుల హక్కులు చట్టాల రక్షణకై భవిష్యత్తులో ప్రభుత్వం ఐదో షెడ్యూల్ నిబంధనలకు లోబడి రూపొందించాలని వలస గిరిజనేతరులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తుర్స కృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, కుర్సం శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు.



అక్షర విజేత ఎర్రుపాలెం: ఎర్రుపాలెంమండల పరిధిలోని రాజులదేవర పాడు గ్రామానికి చెందిన గంతాల వెంకటేశ్వరరావు (30) మంగళ వారం ఉదయం కట్టలేరులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటి ఉధృతికి కొట్టుకుపోయి ఆచూకీ లభించలేదు.వెంకటేశ్వరరావు గల్లంత యిన సమాచారాన్నికుటుంబ సభ్యులు తెలుసుకొని కట్టలేరు వద్దకు వెళ్లి వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో విషయాన్ని స్థానిక ఎర్రుపాలెం ఎస్సై పి వెంకటేష్ కు తెల్పగా హుటా హుటీన ఘటన స్థలానికి తమ రిస్క్ టీం తో చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు.మంగళవారం రాత్రి వరకు వెంకటేశ్వర రావు ఆచూకీలభించలేదు.

# వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న మేడి ఫౌండేషన్ చైర్మన్



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో మంగళవారం ఏరియా హాస్పిటల్ లో ఉన్న వృద్ధులకు మేడి ఫౌండేషన్ చైర్మన్ మేడి కృష్ణ పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని దానిలో భాగంగానే ఈరోజు ఏరియా హాస్పిటల్ లో వచ్చిన పేషెంట్లకు, అడ్మిట్ అయిన పేషెంట్లకు పంపిణీ చేశామని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి మా మేడి ఫౌండేషన్ ముందుంటుందని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతో గిరిజన గురుకులంలో నూతన వసతి గృహ నిర్మాణానికి భూమి పూజ



అక్షర విజేత అదిలాబాద్ టౌన్: అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల ప్రాంగణంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ నిధులతో పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మరియు శాసనసభ్యులు పాయల శంకర్ నూతనంగా నిర్మించనున్న వసతి గృహ సముదాయాలకు (డార్మెంటరీ) నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ లో భాగంగా 75 లక్షలతో నిర్మించ తలపెట్టిన వసతి గృహాలకు భూమి పూజ చేయడం జరిగింది. విద్యార్థుల అభ్యున్నతికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటును అందిస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిల్ కాండే, వైస్ ప్రిన్సిపల్ గోవర్ధన్, స్టార్ ఫిఫ్టీ కోఆర్డినేటర్ మారుతి శర్మ, రిటైర్ ప్రిన్సిపాల్ నర్సింగరావు,ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జిఎఫ్ రాష్టస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



అక్షర విజేత:అచ్చంపేట అచ్చంపేట బాలుర సాంఘిక సంక్షేమ గురుకులం కళాశాలలోని వాలీబాల్ అకాడమీ చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు వాలీబాల్ శిక్షకుడు శివకుమార్ తెలిపారు.అండర్ 19 విభాగంలో ప్రవీణ్, శ్రీకాంత్ అండర్ 17 విభాగంలో వరప్రసాద్ సిద్దు ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో పాల్గొని ప్రతిభ చాటినట్లు తెలిపారు. వీరిని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శాలువాతో సత్కరించి అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చేస్తున్న పాదయాత్రకు మద్దతు

– ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** తెలంగాణ కల సాకారం చేసుకునేందుకు జరిగిన పోరాటంలో ఉద్యమకారుల పాత్ర మరవలేనిదని ఎంతో మంది ప్రాణ త్యాగాలు, అరెస్టులు, లాఠీచార్జీలు, దాడులు, జైలు జీవితాలను సైతం ఎదిరించి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రం సాధించిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ నేత, న్యాయవాది దాసర్ల శ్రీశైలం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అదిలాబాద్ నుండి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ వరకు చేస్తున్న పాదయాత్రకు పేట భాస్కర్ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ ఈనెల15 నుండి 29 వరకు దాసర్ల శ్రీశైలం చేస్తున్న పాదయాత్ర అభినందనీయమని ఉద్యమకారుల పక్షాన గళం విప్పి చేస్తున్న త్యాగం వృధా పోదన్నారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఉద్యమకారులకు ఎలాంటి గుర్తింపు లభించలేదని తెలంగాణ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని ఇచ్చిన హామీల మేరకు వారిని గుర్తించి 250 గజాల ఇండ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పెన్షన్ సౌకర్యం కల్పించినట్లయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారులు రుణపడి వుంటారని పేట భాస్కర్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఉద్యమ నాయకులు కృష్ణ ముదిరాజ్, కేతురి శివన్న, గుండెటి రవి, శాలివాహన బాలచందర్, పద్మ నరేష్, శ్రీనివాసులు, పెందురి మారుతి, మామిళ్ల లక్ష్మణ్, పాలకొండ దత్తు,అత్రం వినోద్, దాసరి విల్లాస్, దుర్గం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల లో కొమురం భీం జయంతి వేడుకలు




**అక్షరవిజేత,చిట్యాల :** చిట్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన కొమురం భీము జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏవైఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ హాజరై మాట్లాడారు. ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన వీరుడు గిరిజనుల లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేశారని తెలిపారు. నిజాం నవాబు సాగించిన దోపిడి దౌర్జన్యాలను ఎదిరించి వీరోచితంగా పోరాడారని ఆదివాసీల గురించి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప గిరిజన నాయకుడిని తెలిపారు. జల్ –జంగిల్ –జమీన్ అని నినదించి ఆదివాసీల హుక్కులు సమస్యలు పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేశాడు. కొమురం భీము ప్రత్యేకమైన ఆదివాసి రాజ్యం కోసం, స్వపరిపాలన కోసం, ఆదివాసి హక్కుల కోసం ఆసాఫ్ జహీ రాజహంసకు వ్యతిరేకంగా పోరాడిన ఒక గొప్ప ఆదివాసి నాయకుడు.

నిజం నవాబు పై గెరిల్లాల తన పోరాటాన్ని కొనసాగించేవాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు గురుకుంట్ల కిరణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ళ ఓదేలు, నాయకులు మైదం శ్రీకాంత్, జక్రిపోతుల ఓదేలు, నోముల శివశంకర్, అశోక్, సదయ్య , మాస్ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన

-పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి

**అక్షర విజేత రాజేంద్రనగర్** మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమి పూజ చేశారు. అనంతరం పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముంగి జైపాల్ రెడ్డి రాష్ట్రంలో విద్యార్థులకు విద్య సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఇంత అడుగు వేశారని భవిష్యత్తుల విద్యార్థులకు మంచి విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు ఉన్నత శిఖరాల ఎదగడానికి మంచి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టీయూడబ్ల్యూజే..

-టీ ఎస్ యూడబ్లూజేయు నుండి టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు శేరిలింగంపల్లి జర్నలిస్టులు

**అక్షరవిజేత శేరిలింగంపల్లి :** తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే అని యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు అభిప్రాయపడ్డారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిధులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లో నిర్వహించారు. చందానగర్ లోని పీజెఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు హాజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120 మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టియుడబ్ల్యుజేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన టీయూడబ్ల్యుజే అధ్యక్షుడు అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే రాష్ట్ర ప్రత్యేక రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యుజెదని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిధులను రాబట్టాలని సవాలు విసిరారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టియుడబ్ల్యూజే, అందుకు అనుగుణంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు చందానగర్ లోని సర్వేనెంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దీంతోపాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లోని మరో 1 ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని టియుడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి గత ఫిబ్రవరిలో వినతి పత్రం సమర్పించి సదరు స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళుతున్నామని అన్నారు.




శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తిస్థాయిలో సహకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు సీనియర్ జర్నలిస్టులు..

ఈ సందర్భంగా పలువురు శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు టిఎస్ యుడబ్ల్యూజే నుండి టియుడబ్ల్యూజేలో చేరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో టీఎస్ యు డబ్ల్యూజే ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మల్లేష్ తదితరులు టీయూడబ్ల్యూజేలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ లో చేరిన వారిని శాలువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు సలహాదారుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, సురేష్, ఖదీర్, రాజు, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రధాన సలహాదారులు ఎంఎం బేగ్, మారుతి కుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేష్, రాజేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ కుమార్, రాజేష్ లతో పాటు జర్నలిస్టులు సుధాకర్, సతిష్ కుమార్, కృష్ణ సాగర్,రాజు సాగర్, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రామస్వామి,పి లక్ష్మణ్ రావు సత్యం, ఆనంద్ గౌడ్, శర్ఫుద్దీన్,శశిధర్ శాస్త్రి, సురేష్, మహేష్, శివ కుమార్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్, కృష్ణ, శైలజ, మల్లేష్ ,మూర్తి, దేవేందర్, కృష్ణమా చారి తదితరులు పాల్గొన్నారు. మాభూమి,నీలగిరి వార్త రిపోర్టర్ లక్ష్మణ్ రావు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కారణంగా శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది...

# కోరుట్ల మండలం లోని పలు గ్రామాలలో దేవాలయాల అభివృద్ధి పనులకు భూమి పూజ

**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** కోరుట్ల మండలం లోని అయిలాపూర్, సంగెం, కల్లూరు, యూసుఫ్ నగర్ గ్రామాలలోని పలు దేవాలయాల లోని అభివృద్ధి పనులకు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా అంజిరెడ్డి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ నిధుల మంజూరు కి కృషిచేసిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు , టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణ రావు దేవాదాయ శాఖ మంత్రి మరియు టీటీడీ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్య నారాయణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పోతుగంటి వెంక గౌడ్, జక్కుల రాజం, ప్యాక్స్ చైర్మన్ సాయిరెడ్డి,పోతుగంటి శంకర్ గౌడ్, మోహన్ రెడ్డి,తుక్కారాం,రసూల్, రమేష్, లక్ష్మణ్, ముక్కెర లింబాద్రి,గుగ్గిళ్ల సురేష్ గౌడ్, గుగ్గిళ్ల ప్రియాంక, నక్క సుదీర్, ముక్కెర రాజేష్, చింతలపెల్లి రాజేశ్వరరెడ్డి, బొల్లపెల్లి కార్తీక్,మారుపాక సుమన్, నాగునూరి గంగాధర్, కుర్మ తిరుపతి, కరిపెల్లి అజయ్, గడ్డం హన్మక్క, ఏనుగందుల పద్మ , గోపిడి నారాయణ, గడప శంకర్, తోట్ల మహేష్, గోపు సందయ్య, పల్లపు అశోక్, మధు,ముకేశ్, అదీబ్, ఉపేందర్, వినయ్, రాజేందర్ రమేష్, మల్లయ్య, లింగం లక్ పతి, బోన్ల వెంకటస్వామి, పెద్దన్న, తీగల మహేష్ రెడ్డి, ముంజ రాజా గౌడ్, రంగు శంకర్, కల్లూరు దేవయ్య, వల్లకొండ నవీన్, గోపిడి గంగాధర రెడ్డి,గోపిడి హనుమంతరెడ్డి, మంతెన గంగ నర్సయ్య, జనీల్, రాజం, నల్ల అరవింద్, గండి కోట రాజం తదితరులు పాల్గొన్నారు..

# అంగన్వాడీలో గ్రోత్ మేళ

**అక్షర విజేత,చిట్యాల :** చిట్యాల మండలంలోని నైన్ పాక అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం రోజున గ్రోత్ మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి.



ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు తీసుకోవాలని, అలా తీసుకున్నప్పుడే బాలింతలు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారన్నారు. గ్రోత్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పిల్లల బరువులను తీయడం, అలాగే వయసుకు తగిన బరువు.ఎత్తుకు తగిన బరువు. లేని వారిని గుర్తించి తీవ్ర పోషణ లోపంతో కూడిన పిల్లలకు అంగన్ వాడి కేంద్రంలో బాలామృతం ప్లేస్ ఇచ్చి గృహ సందర్శన ద్వారా పిల్లలకు, వారి తల్లులకు సరైన పోషకాహారం ఇవ్వాలని ఆమె తగు సూచనలు చేశారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలి కాచి చల్లార్చిన మంచినీటిని తీసుకోవాలి సరైన సమయంలోనే పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి అంగన్ వాడి కేంద్రంలో జనరల్ నాలెడ్జి పెరిగేందుకు ఆటలు, కథలు, పాటలు, ఇంగ్లీష్ పదాలను పిల్లలకు నేర్పించి వారితో మాట్లాడించాలని టీచర్స్ కు సూచనలు చేశారు. అలాగే పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి మెడికల్ భఆఫీసర్ తోని ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మౌనిక, ఇంచార్జ్ ఎంపీడీవో రామకృష్ణ, అంగన్వాడీ సూపర్వైజర్ జయప్రద .హెల్త్ సూపర్వైజర్ సుగుణ కుమారి, ఏఎన్ఎం,స్కూల్ టీచర్లు, ఆశ వర్కర్, గర్భిణీలు, తల్లులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో తండ్రి సీనియర్ అసిస్టెంట్ కోమాలోకి కూతురు మృతి సినిమా కష్టాలను తలపిస్తుంది పంచభూతాలు పగ పట్టినట్లు ఈ ఘటన కోరుట్లలో చోటు చేసుకుంది



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** విధి ఆడిన వింత నాటకంలో ఓ మహిళ ఆర్టీసీ బస్సు ప్రమాదంలో వారం రోజులుగా కదలలేని స్థితిలో ఉన్న భర్త ఆయనతో పాటు ప్రమాదంలో గాయపడిన 23 సంవత్సరాల కూతురు ఆరు రోజులు మృత్యువుతో పోరాడి సోమవారం మృతి చెందడంతో ఆ మహిళ పడుతున్న అరణ్య రోదన అంతులేని ఆవేదన చూసి ఎవరైనా ఇలాంటి కష్టం పగ వాడికి కూడా రాకూడదని పరిస్థితుల మధ్య కన్నీళ్లు దిగమింగుకొని కష్టాలను కడుపులో దాచుకొని హాస్పిటల్లో ఉన్న భర్త గురించి ఆలోచించాలా ? మృతి చెందిన కూతురు అంత్యక్రియలు నిర్వహించాల దిక్కుతోచని స్థితిలో మహిళ అనుభవించిన నరకయాతన పంచభూతాలు సహకరించని పరిస్థితులు కోరుట్ల పట్టణంలో చోటుచేసుకుంది.

ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీ అంటే ఒక నమ్మకం ఒక ధైర్యం ఒక విశ్వాసానికి మారుపేరుగా ఉండేది.. కానీ ఇటీవల కొంతమంది డ్రైవర్ (ప్రైవేట్) లు రోడ్డుపై వాహనాలను మనుషులను కూడా ఏ మాత్రం పట్టించుకోకుండా తమదే ఈ వాహనం నేనే ఈ రోడ్డుకు బస్సుకు రాజు అనుకుని నిర్లక్ష్యపు డ్రైవింగ్ సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ వారికి నచ్చిన చోట నిబంధనలు ఉల్లంఘించి ఆపడం వారికి నచ్చని చోట స్టాప్ ఉన్న ఆపక పోతూ ప్రజల దృష్టిలో ఒక నియంతలాగా మారిపోయారు అనడంలో సందేహం లేదు. రోడ్డుపై చిన్న పిల్లలు, వృద్దులు రోడ్డు దాటే క్రమంలో వారి పైపైకి బస్సును తీసుకెళ్లడం అనేకమంది డ్రైవర్లలో ఈ అజాగ్రత్తలు కనిపిస్తూనే ఉన్నాయి.

కోరుట్ల పట్టణం రవీంద్ర రోడ్డు లో నివాసముంటున్న మధ్యతరగతి కుటుంబానికి చెందిన ప్రవీణ్ చిన్నప్పటినుండి కష్టపడి ఉద్యోగం చిన్నదా పెద్దదా అని చూడకుండా వీఆర్ఏ నుండి సీనియర్ అసిస్టెంట్ వరకు పొదుపు చేస్తూ నా కుటుంబం బాగుండాలి అందరిలో తలెత్తుకు జీవించాలి అని దృఢ సంకల్పంతో భార్య రజిత, పెద్ద కూతురు హిమాశ్రీ పీజీ చదువుతుండగా కుమారుడు చేతన్ సిద్ధార్థ బీటెక్, చిన్న కూతురు జిత్యా ఇంటర్ చదివిస్తూ ప్రవీణ్ వారిని కడుపు కట్టుకొని పొదుపు చేస్తూ ప్రవీణ్ ముగ్గురు పిల్లలను ఎలాంటి కష్టాలు తెలియకుండా హైదరాబాదులో చదివిస్తున్నాడు. సుమారు 18 సంవత్సరాలుగా ప్రవీణ్ అలియాస్ శ్రీనివాస్ విధులలో చక్కని క్రమశిక్షణ అంకిత భావం తో వీఆర్ఏ నుండి వీఆర్వో, జూనియర్ అసిస్టెంట్ నుండి పదోన్నతులు పొంది సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తూ ఏళ్లుగా వారి పని వారు చేసుకుంటూ వారు వాడకట్టులో ఉన్నారా లేదా అనే విధంగా అందరితో కలిసి మెలిసి నివాసముంటున్నారు.. నీలం ప్రవీణ్ 44 సంవత్సరాలు ఆయన కూతురు నీలం హిమశ్రీ 23 సంవత్సరాలు ఇరువురు కలిసి అక్టోబర్ 16వ తేదీ మెట్పల్లి వెళుతుండగా మెట్పల్లి వట్టి వాగు సమీపంలో ధర్మకాట ఎదురుగా మెట్పల్లి నుండి కోరుట్ల వైపు వస్తున్న ఓ లారీ ధర్మాకాంట వైపు వెళ్లడానికి రోడ్డు క్రాస్ చేస్తుండగా వెనక నుండి అదే రోడ్డులో మెట్పల్లి నుండి కోరుట్ల రూటులో వస్తున్న ఆర్టీసీ బస్సు తన రూటులో లారీ రోడ్డు క్రాస్ చేస్తూ ముందుండగా డ్రైవర్ ఆగకుండా అతివేగంగా లారీని తప్పించి ఆపోజిట్ సైడ్ లో ఎవరైనా ఉన్నారా లేరా అని చూసుకోకుండా నిర్లక్ష్యంగా ముందుకెళదామని 100% రాంగ్ రూట్లో వెళ్లే క్రమంలో ఎదురుగా తన రూట్లో తాను వస్తున్న నీలం ప్రవీణ్ వాహనానికి ఢీ కొట్టింది బైక్ పై ఉన్న నీలం ప్రవీణ్ అతని కుమార్తె హిమశ్రీ ధర్మకాంట ప్రక్కన లోతైన ప్రదేశంలో తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో పడిపోయారు విషయం తెలుసుకున్న బంధువులు. గమనించిన స్థానికులు హుటాహుటిన నిజామాబాద్ లోని మెడికేర్ అనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా ప్రవీణ్ కు తలకు గాయమై రెండు చోట్ల కాలు విరగగా రెండు చోట్ల కాలికి ఆపరేషన్ నిర్వహించి రాడ్లు వేశారు వారం రోజులు గడచిన నీలం ప్రవీణ్ లో కేవలం కదలిక మినహా కళ్ళు తెరవలేక మాట్లాడలేక మృత్యువుతో కొట్టుమిట్టాడుతున్నాడు.

మృత్యువుతో పోరాడి ఓడిన హిమశ్రీ

అక్టోబర్ 16వ తేదీన ఆర్టీసీ బస్సు ద్వారా ప్రమాదానికి గురై రెండు కాళ్లు విరిగిపోగా తలలో బ్లడ్ గడ్డకట్టి వారం రోజులు వెంటిలేటర్ పై వైద్య పరీక్షలు అందించిన ప్రయోజనం లేకుండా అక్టోబర్ 21వ తేదీ సోమవారం సాయంత్రం ఎంతో బంగారు భవిష్యత్తు ఉండి హైదరాబాదులో పీజీ చదువుతున్న హిమశ్రీ తుది శ్వాస విడిచింది. ఆమె అంత్య క్రియలు అశ్రు నయనాల మధ్య ఓవైపు భర్త చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ మరోవైపు ఇంటికి పెద్ద కూతురు మృత్యువాత పడడంతో ప్రవీణ్ భార్య కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. విధి ఆడిన వింత నాటకంలో చేయని తప్పుకు ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో జరిగిన ప్రమాదంలో ప్రవీణ్ మృత్యుతో కొట్టుమిట్టాడుతుండగా మంగళవారం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారని బంధువులు పేర్కొన్నారు. హిమశ్రీ మృతికి కారణమైన ఆర్టీసీ యజమాని గుజరాత్ కు చెందిన రాజుపై ఎ1, డ్రైవర్ మార్కాపురి హరీష్ పై ఎ2 చట్టారీత్యా తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసినట్లు మెట్పల్లి పోలీసులు పేర్కొన్నారు. మల్లి ఎవరు కూడా ఇలాంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయకుండా డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకొని ప్రవీణ్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయవలసిందిగా బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధ్యాయుల పిఆర్సి ని వెంటనే అమలు చేయాలి

**-టి పి యు ఎస్ నాయకులు బుర్ర సదయ్య**



**అక్షరవిజేత,చిట్యాల :** ఉపాధ్యాయుల పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని జిల్లా నాయకులు బుర్ర సదయ్య అన్నారు. చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు భోజన విరామ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులకు చెల్లించాల్సినటువంటి ఐదు డిఏలు పెండింగ్ బకాయాలను వెంటనే చెల్లించాలని పిఆర్సినీ వెంటనే అమలు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు అన్నింటిని వెంటనే పరిష్కరించాలని టిపి యు ఎస్ జిల్లా బాధ్యులు బుర్రసదయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కానుగుల రఘుపతి గోపగాని భాస్కర్ గౌరవ అధ్యక్షుడు శ్రీరాం రఘుపతి మారబోయిన మహేందర్ ఎద్దుల మనోహర్ తోట సతీష్ సుధాకర్ మరియు మండలంలోని పాఠశాలలో ఉపాధ్యాయిని లేదు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలకు నిరసన తెలిపారు ఉద్యోగ ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటే టిపి యు ఎస్ బలపరిచి అభ్యర్థిని ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించకుంటే దశల వారి పోరాటం చేస్తామని పేర్కొనడం జరిగింది

# తీవ్ర తుఫానుగా మారనున్న వాయుగుండం.. ఈ జిల్లాలకు వర్ష సూచన

**అక్షరవిజేత,తెలంగాణ :** తెలంగాణలో రాబోయే రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుందని.. పారాదీప్‌కు 700 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని తెలిపింది. పశ్చిమ వాయువ్య దిశగా కదిలి తూర్పు మధ్య బంగాళాఖాతంలో బుధవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఆ తర్వాత వాయువ్య దిశగా కదులుతూ 24వ తేదీ వరకు తీవ్ర తుఫానుగా మారుతుందని హెచ్చరించింది. అదే రోజు రాత్రి, 25న ఉదయం ఒత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతమైన పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వస్తాయని.. గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. అలాగే, ఉపరితల ద్రోణి వాయుగుండం నుంచి దక్షిణ తమిళనాడు తీరం వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

# ప్రభుత్వ హాస్టల్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

**-అపస్మారక స్థితిలోకి విద్యార్థి చికిత్స నిమిత్తం మొదట జనరల్ ఆసుపత్రికి తర్వాత ప్రైవేట్ ఆసుపత్రికి -రెండు రోజులు అబ్జర్వేషన్లో పెడితే కానీ చెప్పలేమన్న వైద్యులు**





**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్లో డిగ్రీ మొదటి సంవత్సరం విద్య అభ్యసిస్తున్న విద్యార్థి ఆత్మహత్యాయత్నం కు పాల్పడిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్లో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. మేళ్లచెరువుకు చెందిన విద్యార్థి శివమణి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ డిగ్రీ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడు. కాగా సోమవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం కు ప్రయత్నించాడు. చుట్టుపక్కల వారు గమనించి వారించడంతో విద్యార్థి అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. దీంతో విద్యార్థిని మొదట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా అక్కడ తగిన సౌకర్యాలు లేవని చెప్పడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. విద్యార్థి ఆత్మహత్యాయత్నం కు సంబంధించిన కారణాలు తెలియ రాకపోగా విద్యార్థి చదువు పేరుతో హాస్టల్లో ఉంటూ ఓ హాస్పిటల్లో పనిచేస్తున్నట్లు తెలిసింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు హాస్టల్లో ఉండాల్సిన వార్డెన్ ఉండకపోవడంతోనే విద్యార్థులు ఇష్టానుసారంగా హాస్టల్కు వచ్చి వెళు తున్నారు. సదరు విద్యార్థి ఏ కారణంతో ఆత్మహత్య యాత్నంకు ప్రయత్నించాడు... ఆ సమయంలో విద్యార్థి హాస్టల్లో కాకుండా బయట ఎందుకు ఉన్నాడు...అనేవి తెలియాల్సి ఉంది. హాస్టల్ వార్డెన్ స్థానికంగా ఉండకపోవడంతోనే ఇలాంటివి చోటు చేసుకుంటున్నాయని వార్డెన్ హాస్టల్ భారాన్ని వర్కర్లపై వదిలేసి తాను సమయపాలన లేకుండా ఇష్టానుసారంగా వచ్చి వెళుతుండడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. హాస్టల్ ఎదుట కనీసం బోర్డుపై తన పేరు కూడా ఎక్కించుకోకపోవడం గతంలో పనిచేసిన వార్డెన్ పేరుతోనే బోర్డు ఉండడంతో విధుల పట్ల సదరు వార్డెన్ కు ఉన్న నిర్లక్ష్యం అర్థమవుతుంది. ఈ విద్యార్థి ఒక్కడే చదువు పేరుతో బయట పనిచేస్తున్నాడా లేక మరెవరైనా ఇలా పనిచేస్తున్నారా అనే విషయాలను ఉన్నత అధికారులు తేల్చాల్సి ఉంది.

# సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్‌గా వైద్య విధాన పరిషత్.. ఆస్కి ప్రతిపాదనలపై ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ సమీక్ష



**అక్షరవిజేత,తెలంగాణ :** తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) హాస్పిటళ్ల పనితీరుపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ సీ రాజనర్సింహ సమీక్షించారు. దీంతోపాటు సెకండరీ హెల్త్ కేర్ డైరక్టరేట్‌గా తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ)ని బలోపేతం చేయడానికి తీసుకోవల్సిన చర్యలపై అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) రూపొందించిన ప్రతిపాదనలపైనా ఆయన సమీక్షించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీసులో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్, అధికారులు శ్రీనివాస్, పద్మజ, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) కన్సల్టెంట్లు సుబోధ్, వీరభద్రయ్య, శ్రీదేవి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు. టీవీవీపీని సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్‌గా మార్చడం కోసం రూపొందించిన ప్రతిపాదనలను ఆస్కి కన్సల్టెంట్లు మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ సీ రాజనర్సింహ మాట్లాడుతూ టీవీవీపీ పరిధిలోని జిల్లా, ఏరియా హాస్పిటళ్లలోనే ఎక్కువ మంది రోగులు చికిత్స పొందుతున్నారని చెప్పారు. కనుక ఆయా హాస్పిటళ్లలో అన్ని రకాల వసతులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రస్తుత అవసరాలను మాత్రమేగాకుండా, భవిష్యత్ అవసరాలు, ఓపీ, ఐపీ, పడకల స్ట్రెంత్‌ను కూడా దృష్టిలో పెట్టుకుని ప్రతిపాదనల్లో మార్పులు చేయాలని సూచించారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ (ఐపీహెచ్ఎస్) ప్రకారం హాస్పిటల్స్‌లో క్లినికల్, నాన్ క్లినికల్ స్టాఫ్ ప్యాటర్న్ ఉండాలన్నారు.

ఈ మేరకు అవసరమైన అదనపు పోస్టులను మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని దామోదర్ సీ రాజనర్సింహ అన్నారు. డాక్టర్లు, ఇతర ఉద్యోగుల ప్రమోషన్లు, ఇతర సర్వీసు అంశాల్లో ఇబ్బందులు, లీగల్ చిక్కులు తలెత్తకుండా ప్రతిపాదనలు ఉండాలన్నారు. ఏపీలో ఏవీవీపీని సెకండరీ హెల్త్ కేర్‌గా మార్చినట్టు అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, అక్కడ తలెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకుని, అవి పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

చాలాచోట్ల డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ టీచింగ్ హాస్పిటల్స్ కిందకు వెళ్లిపోయాయని మంత్రి రాజ నర్సింహకు అధికారులు తెలిపారు. కొన్ని పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు టీవీవీపీ పరిధిలోకి వచ్చాయని అధికారులు తెలిపారు. టీవీవీపీ పరిధిలోకి వచ్చిన పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలకు అవసరమైన స్టాఫ్‌తోపాటు, ఏమేం ఎక్విప్‌మెంట్ అవసరమో ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి సూచించారు. జనరల్ మెడిసిన్, సర్జరీ, గైనిక్, పీడియాట్రిక్ వంటి బేసిక్ వైద్య సేవలు అన్నీ టీవీవీపీ హాస్పిటళ్లలో అందుబాటులో ఉండాలన్నారు. 85 శాతం మంది రోగులకు జిల్లాల్లోనే వైద్యం అందించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యం అని, ఈ లక్ష్యం నెరవేరాలంటే జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి సూచించారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com